# 26, 27 తేదీల్లో చంద్రన్న ఉద్యోగ మేళా: మంత్రి రావెల

**ఈనాడు, హైదరాబాద్:** రావెల ట్రస్ట్-వికాస ఆధ్వర్యంలో ఈ నెల 26, 27 తేదీల్లో గుంటూరులో 'చంద్రన్న ఉద్యోగ మేళా' కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు మంత్రి రావెల కిషోర్‌బాబు తెలిపారు. సచివాలయంలో శుక్రవారం ఆయన ఈ వివరాలు వెల్లడించారు. గుంటూరులోని ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగే ఈ ఉద్యోగ మేళాలో సుమారు 60 కంపెనీలు పాల్గొననున్నాయని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 20వ తేదీలోగా 'రావెలట్రస్టు' వెబ్‌సైట్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులకు ఉచిత భోజనం సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. ఎస్సీ సబ్‌ప్లాన్ కింద మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, పంచాయతీలు, ఇతరచోట్ల ఎస్సీ కాలనీల్లో రూ.602 కోట్లతో రహదారులు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీచేసిందని మంత్రి తెలిపారు.